**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.05.01.2022.**

**<u>బ్లేడ్ బ్యాచ్ మరియు గంజాయి సేవించే వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్.</u>**

***<u>...శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు...</u>***

ది.05.01.2022వ తేదీన విజయవాడ నగరంలోని నార్త్ డివిజన్ పరిధిలో గల సత్యనారాయణపురం, అజిత్ సింగ్ నగర్ మరియు నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండేటటువంటి బ్లేడ్ బ్యాచ్ మరియు గంజాయి సేవించే వ్యక్తులకు అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.యస్ గారు వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.యస్ గారు మాట్లాడుతూ... నేరప్రవృత్తిని మార్చుకుని మంచిమార్గంలో నడవాలని, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి భంగం కలిగించకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నేర ప్రవృత్తిని మార్చుకోని వారిని ఉపేక్షించకుండా నగర బహిష్కరణ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా మంచిమార్గంలో నడుచుకునే వారికి వ్యాపారసంస్థలతో మాట్లాడి వారికి ఉపాధిని కల్పించడం జరుగుతుందని వివరించారు. వీరిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని మరియు వీరి తల్లిదండ్రులను, వీరి యజమానులను పిలిపించి వారి ద్వారా వీరి నడవడికలను గమనిస్తూ ఉండాలని, వీరిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు.

అజిత్ సింగ్ గనర్, సత్యనారాయణపురం మరియు నున్న పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి తాగడానికి అనుకూలమైనటువంటి ప్రదేశాలైన న్యూ ఆర్.ఆర్. పేట వెనుక, ఎక్సెల్ ఫ్యాక్టరీ, సింగ్ నగర్ రైల్వే ట్రాక్, దేవీ నగర్ రైల్వే ట్రాక్, గద్దె వారి పొలాలు, కేదారేశ్వర పేట, మట్టి రోడ్, మధురా నగర్ రైల్వే కట్ట, యర్ర కట్ట బ్రిడ్జి డౌన్, సాంబమూర్తి రోడ్, అన్న కాంటీన్ వెనుక, డిస్నీ ల్యాండ్, వాంబే కాలనీ రైల్వే ట్రాక్ రోడ్, సుందరయ్య నగర్ కట్ట ప్రాంతాలను నగర పోలీస్ కమీషనర్ గారు పరిశీలించి ఆయా ప్రాంతాలలో వెలుతురు సరిగా లేనందున తదితర సమస్యలను పరిష్కరించడానికి రైల్వే అధికారులు మరియు ఇతర అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలియచేసారు.

**<u>పోలీస్ వారికి సూచనలు</u>**

- ⇨ విధిగా చెడునడత కల్గిన వారికి ప్రతి ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించాలి.
- ⇨ గంజాయి సేవించే నిర్మానుష్య ప్రదేశాలను గుర్తించి సదరు ప్రాంతాలలో పోలీస్ వారితో గస్తీలు నిర్వహించాలి.
- ⇨ చెడునడత కల్గిన వారి తల్లితండ్రులను మరియు యజమానుల ద్వారా వారి కదలికలపై నిఘా ఉంచాలి.

*(మిగతాది తరువాత పేజీలో...)*

- ➡ స్థానిక ప్రజలతో సమావేశాలు నిర్వహించి పిల్లలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వారిపై నిఘా ఉంచేలా వారిని చైతన్యం చేయాలి.
- ➡ గంజాయి విక్రయించే వారిపై దృష్టి పెట్టి గంజాయి విక్రయాలను అరికట్టడానికి చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలి.
- ➡ గంజాయి మరియు ఇతర మత్తుపదార్ధాలకు బానిసలైన వారిని గుర్తించి వారిలో మార్పు తీసుకుని రావడానికి డీ ఎడిక్షన్ సెంటర్‌లకు పంపి తగు చర్యలు తీసుకోవాలి.
- ➡ పోలీస్ వారి ఆధ్వర్యంలో విజయవాడ సిటీ టాస్క్ ఫోర్స్ నందు ప్రత్యేకంగా డీ ఎడిక్షన్ సెల్‌ను ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది.
- ➡ నేరాలు జరగడానికి అవకాశం ఉన్న చీకటి ప్రదేశాలను గుర్తించి, సదరు ప్రాంతాలలో స్థానిక అధికారులతో మాట్లాడి లైటింగ్ ఏర్పాటు చేయించాలి.

**<u>ప్రజలకు పోలీస్ వారి సూచనలు</u>**

- ➡ ఎవరైనా చెడు నడత కల్గిన వ్యక్తులు యొక్క సమాచారం సమీపంలోని పోలీస్ వారికి లేదా డయిల్-100కు గాని సమాచారం ఇవ్వవలెను.
- ➡ మత్తు పదార్ధాలు విక్రయించే వారి గురించి గాని మరియు సేవించే వారి వివరాలను పోలీస్ వారికి తెలియజేయవలెను.
- ➡ ఎవరైనా అకతాయ వ్యక్తులు వీధులలో తిరుగుతూ ప్రజా శాంతికి భంగం కల్గించిన, వారి గురించి సమాచారం ఇచ్చిన ఎడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- ➡ మత్తు పదార్ధాలు సేవించే నిర్మానుష్య ప్రదేశాలు గుర్తించి సదరు సమాచారం పోలీసు వారికి తెలియ జేసిన ఎడల, స్థానిక అధికారులతో మాట్లాడి అక్కడ తగు లైటింగ్ మరియు పోలీస్ గస్తీ ఏర్పాటు చేయడం జరుగుతుంది.
- ➡ బాధ్యతగల పౌరులుగా తమ వంతుగా పోలీస్ వారికి సమాచారం ఇచ్చి సమాజ శ్రేయస్సు కోసం తగు కృషి చేయవలెనని, అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది.

--x--